




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 31 మే 2025 పేజీలు 9


### నాలా పనులు వేగవంతంగా

# పూర్తి చేయాలి

**అధికారులను ఆదేశించిన కమిషనర్ ఆర్.వి.కర్ణన్**



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా నాలా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిహెచ్ ఎంసి కమీషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం చార్మినార్ జోన్ సంతోష్ నగర్ సర్కిల్ లో నాలా పనులు యాకుత్ వుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, ఎమ్మెల్సీ మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫ్ఫెండీ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మౌలానా కా చిల్ల, గంగానగర్ నాలాలను కమిషనర్ పరిశీలించారు. మౌలానా కా చిల్ల, గంగానగర్ నాలాల వలన పలు కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ కమీషనర్ కు వివరించారు. గంగానగర్ నాలా మరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయని, ఇప్పటి వరకు 70 శాతం పనులు పూర్తయ్యాయని ప్రాజెక్టు ఈఈ బి.ఎల్.శ్రీనివాస్ కమిషనర్ కు వివరించారు. మిగిలిన 30 శాతం పనులు తొందరగా పూర్తి చేయాలని కమిషనర్ ప్రాజెక్టు అధికారిని ఆదేశించారు. గంగా నగర్ నాలాకు ఇరువైపులా జలమండలి పైప్ లైన్ సమాంతరంగా ఉన్నందున జిహెచ్ఎంసి మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ వింగ్, జలమండలి మిగతా 2లో

### లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టపరంగా

# కఠిన చర్యలు తీసుకుంటాం

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని,స్కానింగ్ సెంటర్లో అర్హులైన డాక్టర్లు రికార్డు రిపోర్టులు అనుమతి పొందిన స్కానింగ్ మిషన్లు మాత్రమే ఉండాలని,ఏదైనా మార్పులు ఉంటే,వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి తెలియజేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా అప్రొప్రీ ట్ ఆథారిటీ కమిటీ పిసిపి ఏన్డీటీ చట్టం సమీక్షా సమావేశంలో జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలు విధిగా నిర్దేశించిన నిబంధనల ప్రకారం నిర్వహించాలని, స్కానింగ్ చేయించుకున్న గర్భిణీ స్త్రీల వివరాలు తప్పనిసరిగ్గా రిజిస్టర్‌లో నమోదు చేయా లన్నారు. ఆదే రోజు ఆన్‌లైన్‌లో మిగతా 2లో

### కాంగ్రెస్ పార్టీ నాయకుల వేధింపులతో

# అమాయకుడు బలి

**ఎమ్మెల్యే మాధవరం**

**కూకట్‌పల్లి, మేజర్‌న్యూస్ :**కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బోరబండ డివిజన్ బిఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సర్దార్... కాంగ్రెస్ కార్పొరేటర్ వేధింపులు వల్ల ఆత్మహత్య చేసుకోవడం ఎంతో కలచివేసిందని అన్నారు.. మిగతా 2లో




# కాంగ్రెస్ పార్టీ నాయకుల వేధింపులతో అమాయకుడు బలి



**మొదటి పేజీ తరువాయి** : గత కొన్ని నెలలుగా సర్దార్ ని పలు రకాలుగా వేధిస్తున్నారని.. 15 రోజుల క్రితం సర్దార్ ఇంటిని సైతం కూల్చి వేయించారు అని అన్నారు.. అన్ని వైపుల నుంచి వేధింపులు ఎక్కువ కావడంతో తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు... రెండున్నర ఏళ్ల వయసున్న పిల్లలు ,భార్య అనాథలు అయ్యారని ఇలా అమాయక ప్రజలను వేధిస్తూ రాక్షసుల్లా పీడిస్తున్న ఇలాంటి నాయకులను క్షమించరాదని . వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు .. ప్రజలు కూడా వీరి అరాచకాలను గమనిస్తున్నారని తొందరలోనే ఇటువంటి నాయకులకు ముగింపు పలికే రోజు వస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.

బిఆర్ఎస్ పార్టీలో పది సంవత్సరాలు అధికారులు అనుభవించి కాంగ్రెస్కు వెళ్ళిన నాయకులే ఈ అరాచకాలు చేస్తున్నారు అని .. పిసిసి అధ్యక్షుడు గమనించాలి అని అన్నారు..కెసిఆర్ ప్రభుత్వంలో చిన్న, మధ్య తరగతి కుటుంబాలు ఇల్లు కట్టుకుంటే స్వాగతించాం అని...ప్రతి సోమవారం ప్రజావాణిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిల్డింగ్ లపై పిర్యాదులు చేయడం...బెదిరించినిర్మాణదారుల వద్ద డబ్బులు దండుకోవడం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి నా అని ఎద్దేవా చేసారు...శేరిలింగంపల్లిలోని అయ్యప్ప సొసైటీలో ఎలాంటి పర్మిషన్లు లేకుండా బిల్డింగ్ నిర్మిస్తుంటే ఎందుకు కూల్చివేతలు చేపట్టలేదు అని అన్నారు..

బిఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సర్దార్ మృతికి కాంగ్రెస్ పార్టీనే బాధ్యత వహించాలి అని అన్నారు...అలాగేఫతేనగర్ బ్రిడ్జి కోసం నాటి మంత్రి కేటీఆర్ నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారు అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం పోవడం వల్లే మొన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఫతే నగర్ బ్రిడ్జి అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని.. లేని ఎడల బ్రిడ్జి వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. ప్రజల పక్షాన పోరాడతాము అని తెలిపారు.

# టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలు విజయవంతం చేద్దాం




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : నేడు 31 శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో నిర్వహిస్తున్న తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ వేడుకలను శేరిలింగంపల్లి జర్నలిస్టులందరం భారీగా తరలివెళ్లి విజయవంతం చేద్దాం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో జర్నలిస్టులు గా మనం ఉద్యమంలో ముందున్నాం. తెలంగాణ జర్నలిస్టు ఫోరం టీజేఎఫ్ వేదికగా 'తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులు' అనే నినాదంతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కదం తొక్కాము. తెలంగాణ రాష్ట్ర సాధనలో మనం ఉండటం మన తరం జర్నలిస్ట్ ల అదృాఎష్టం. అందుకే టీజేఎఫ్ ను స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో రజతోత్సవ సంబురాలు జరుపుకోవాలని మన నాయకత్వం నిర్ణయం తీసుకుంది. శనివారం నగరంలోని నెక్లెస్ రోడ్ జలవిహార్ లో నిర్వహించనున్న టిజెఎఫ్ రజతోత్సవ వేడుకలకు మనమందరం తరలి వెళ్ళి మన ఉద్యమ జ్ఞాపకాలను గుర్తుచేసుకుని సంబరాలు చేసుకుందాం.శేరిలింగంపల్లి జర్నలిస్ట్ లందరం ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేద్దాం.

# జోనల్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే గాంధీ



గచ్చిబౌలి ,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హేమంత్ బోర్ఖడే ను శుక్రవారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు,చేపట్టవలసిన పలు అభివృాఎద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది అని ,పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడాలని , అభివృాఎద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, వర్షాలకు గుంతలు పడితే పూడ్చలేని పరిస్థితి నెలకొందని , రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే దృాఎష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృాఎద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృాఎద్ధి విషయంలో అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృాఎషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు.దీని పై జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ వెంట కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ లు ఉన్నారు.

# రాజాశ్రీనివాస్ నగర్‌లో చెట్ల కొమ్మలు తొలగించండి

## కాలనీ అధ్యక్షుడు ఏడుకొండలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని రాజా శ్రీనివాస్ నగర్ కాలనీవాసులు శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి తమ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరారు. సిద్ధి వినాయక దేవాలయం సమీపంలో భారీ చెట్టుకొమ్మలు విద్యుత్ తీగలను ఆనుకొని ఉండడంతో వర్షం వచ్చినప్పుడు, ఈదురు గాలులు వీచినప్పుడు కరెంటు తీగలు రాపిడికి గురవుతున్నాయని, చెట్లను తాకితే షాక్ కొడుతున్నాయని, చెట్టు కొమ్మలు కొట్టివేయాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఈ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజాశ్రీనివాస్ నగర్ వెల్ఫేర్ అసోసియే షన్ అధ్యక్షుడు ఏడుకొండలు, ప్రధాన కార్య దర్శి జయప్రకాశరావు, రాము, శ్రీకాంత్, ప్రకా ష్ రెడ్డి, సాయికుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకన్న తదితరులు పాల్గొన్నా రు.

# నాలా పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి :** అధికారులు కలిసి క్లీన్ చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జహంగీర్ నగర్ కాలనీ నుండి మౌలానా కా చిల్ల నాలా వరకు డ్రైనేజీ కాలువ నిర్మాణం ఆవశ్యకత కార్పొరేట్ కమీషనర్ కు వివరించగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.కమీషనర్ వెంట జలమండలి ఎం.డి అశోక్ రెడ్డి, జోనల్ కమిషనర్ వెంకన్న, జోనల్ ఎస్.ఈ మహేశ్వర రెడ్డి, ప్రాజెక్టు ఈఈ బి.ఎల్ శ్రీనివాస్, డిప్యూటీ కమీషనర్ మంగతాయారు, పత్తర్గట్టి కార్పొరేటర్ సోహెల్ మహమూద్ ఖాద్రీ, డబీర్ పుర కార్పొరేటర్ అలందార్ హుస్సేన్ ఖాన్, రెయిన్ బజార్ కార్పొరేటర్ వాసా ఉద్దీన్, సంతోష్ నగర్ కార్పొరేషన్ ముజఫర్ హుస్సేన్, తలాబ్ చంచలం డాక్టర్ సమీనా బేగం, మొఘల్ పుర కార్పొరేటర్ నస్రీన్ సుల్తానా, కుర్మగూడ కార్పొరేషన్ షఫత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం

**మొదటి పేజీ తరువాయి** :వారి వివరాలను ప్రభుత్వానికి సమర్పించాలని,జిల్లాలో స్టేట్ మానిటరింగ్,జిల్లా తనిఖీ బృందాలు నిర్వహించిన తనిఖీలో సికింద్రాబాద్‌లోని న్యూ లైఫ్ ఆసుపత్రిలో అనుమతిలేని స్కానింగ్ మిషన్‌ను గుర్తించి, సీజ్ చేసి,యాజమాన్యంపై చట్టరీత్యా కోర్టులోకేసు నమోదు చేయాలన్నారు. సైదాబాద్‌లోని వివేకానంద ఆసుపత్రిలో అనుమతి లేకుండా ఉన్న రెండు స్కానింగ్ మిష,న్ గుర్తించి,సీజ్ చేసి యాజమాన్యంపై చట్టరీత్యా కోర్టులో కేసు నమోదు చేసి,రెండు లక్షల మేరకు జరిమానా విధించాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్లు నిర్వహించిన తనిఖీలో నిబంధనలు ఉల్లంఘించిన 26 స్కానింగ్ సెంటర్లకు రూ. 50వేల చొప్పునా వసూలు చేయాలన్నారు. నిబంధనలను ఉల్లంఘించినట్లయితే స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాలు, సంబంధించిన సమస్యలపై టోల్ ఫ్రీ నెం.1800..599.. 3366ద్వారా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఫిర్యాదు చేయాలని,ఈ చట్టంపై విరివిగా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటి,ప్రత్యేకంగా జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం అమలుపై,నిర్వహిస్తున్న కార్యక్రమాలపై.నిబంధనలు ఉల్లంఘించిన స్కానింగ్ సెంటర్లపై తీసుకోనున్న చర్యలపై స్వచ్ఛంధ సంస్థల సహకారంతో నిర్వహించిన అవగాహన సదస్సులపై నివేదికను సమర్పించాలని నివేదించారు. ఈ సమీక్షా సమావేశంలో ఏ.సి.పి. వేంకటేశ్వర్‌రెడ్డి,స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి వందన, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్లు,జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు,టి. నరసింహ,ఆంజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం హుడా కాలనీ నూతన కమిటి ఏక్రగీవ ఎన్నిక

## అధ్యక్షులుగా ఆనంద్‌రాజ్, కార్యదర్శిగా సతీష్‌కుమార్

## దేవాలయ కమిటి అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీనివాస్‌రావు, సత్యనారాయణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం హుడా కాలనీ ( ఏ టైప్ కాలనీ ) ననూతన కమిటి ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. కాలనీ అధ్యక్షులు జి. ఆనంద్‌రాజ్, ప్రధాన కార్యదర్శిగా సతీష్‌కుమార్‌లు మరోసారి ఎన్నికయ్యారు. కాలనీలోని శ్రీ పోచమ్మ దేవాలయం కమిటి అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, కార్యదర్శిగా సత్యనారాయణలు ఎన్నిక కాగా గురువారం కాలనీలోని దేవాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఎన్నికల అధికారి బాల్‌రెడ్డి, సత్తయ్యలు నూతన కమిటి అధ్యక్ష, కార్యదర్శులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్బంగా కాలనీ నూతన అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద్‌రాజ్, సతీష్‌కుమార్‌లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమను మరోసారి కాలనీ ప్రతినిధులను ఎన్నుకున్నందుకు కాలనీ అభివృద్ధికి ముందుకు సాగుతామని, కాలనీలోనెలకొన్న సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించే విధంగా పని చేస్తామని హామీ ఇచ్చారు.

# కొత్త జిల్లాలకు - ఇతర ఆఫీసులకు అదనపు పోస్టులు సృష్టించి కొత్త నోటిఫికేషన్లు వేయాలి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ నిరుద్యోగుల జ్ఞీఏసీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.క్రి ష్ణయ్య (రాజ్య సభ సభ్యతుడు) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆయన మాటల్లో ముఖ్యాంశాలు ఇవే-6 సంవత్సరాల క్రితం కొత్తగా 23 జిల్లాలు ఇతర ఆఫీసులో పెద్ద ఎత్తున సృష్టించి మంజూరు చేశారు కానీ వీటికి ఇంత వరకు పోస్టులు సృష్టి0చే మంజూరు చేయలేదు. కేవలం పాత పోస్టులతోనే సర్దుబాటు చేశారు. దీని మూలంగా ఏ ప్రభుత్వ ఆఫీసులలో సరిపోను లేదు. ఆఫీసర్ స్థాయి పోస్టులలో ఒక్కొక్క ఆఫీసర్ కు 3,4 ఆఫీసులను ఇంచార్జీలను పెట్టి సర్దుతున్నారు. కావున ప్రభుత్వ యంత్రాంగం సమర్ధవంతంగా సాగాలంటి ఇన్చార్జిలతో పూర్తిస్థాయి అధికారులను నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కావున కొత్త నోటిఫికేషన్లు వేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ఆర్.క్రిష్ణయ్య. 6 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ 23 జిల్లాలోని వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు, అలాగే పెద్ద యెత్తున తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయి. అలాగే 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజినల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పోరేషన్లు, 25 %ఐూా% ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలీస్ కమిషనరేట్లు, 4,383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయి. ఇందులో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4 సర్వీస్ పోస్టులు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు పోస్టులు మంజూరు చేయలేదు. వీటికి పోస్టులు వెంటనే మంజూరు చేయాలి. -అని ఆర్.క్రి ష్ణయ్య కోరారు.

ఇందులో డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా లెక్కిందాలి. వాటిలో గ్రూప్-150 శాతం, గ్రూప్-2 లో 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలాన్నారుఅలాగే టీచర్ పోస్టుల ఈ విషయంలో ప్రభుత్వ పాఠశాలల పోస్టులు, ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనారిటీ గురుకుల పాఠశాల పోస్టులు, ఆదర్శ పాఠశాల పోస్టులు కూడా వేరువేరుగా జరపడంతో మెరిట్ అభ్యర్ధులు ఈ మూడు నాలుగు రకాల యాజమాన్యాల పాఠశాలలో మెరిట్ ఉన్న ఒకే అభ్యర్థి సెలెక్ట్ అవుతాడు. ఒకే యాజమాన్యం పాఠశాల లో జాయిన్ అవుతారు. సెలెక్ట్ అయిన మిగతా మూడు వృధా అవుతాయి. అందుకే ఆప్షన్ పద్ధతి పెట్టడం, వెయిటింగ్ లిస్ట్ పెట్టడం, అన్ని పలితాలు ఒకేసారి ప్రకటించడం లాంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సుచిస్తున్నాము.-అని ఆర్.కృష్ణయ్య కోరారు.

ఈ సమావేశంలో హరికృష్ణ, ఎట్టల్, రము, జె ఆనంతయ్య, వేముల రామకృష్ణ, మోతీలాల్ నాయక్, రాజేందర్. పళ్ళ సతీష్, మోదీ రాందేవ్. నిమ్మల వీరన్న, బాలయ్య, జనార్దన్, నందా గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# గోవాఫెస్ట్ 2025లో 'బిగ్‌బియర్స్' ప్రత్యేక ఆకర్షణ



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ అడ్వర్టైజింగ్ మరియు బ్రాండింగ్ సంస్థ 'బిగ్‌బియర్స్' గోవాఫెస్ట్ 2025లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అకౌంట్ మేనేజ్‌మెంట్, డిజిటల్ మార్కెటింగ్, యూఐ/యూఎక్స్, 3డీ, ఆర్ట్ డైరెక్షన్, వీడియో ప్రొడక్షన్ విభాగాల ప్రతినిధులు కృత్రిమ మేధ ఆధారిత పెర్ఫార్మెన్స్ మార్కెటింగ్, మెటా స్ట్రాటజీలు, యూట్యూబ్ కథనాలు, ఆధునిక ఆర్ట్ డైరెక్షన్ వంటి సమకాలీన అంశాలపై సెషన్లలో పాల్గొన్నారు.బిగ్‌బియర్స్ క్రియేటివ్ హెడ్, మేనేజింగ్ డైరెక్టర్ బంకుపల్లి గణేశ్ శాస్త్రి మాట్లాడుతూ, ఈ ఈవెంట్ సృజనాత్మకత, విజన్, ప్రేరణతో నిండిన ఉత్సవమని, వీఎంఎల్ చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ సెంథిల్ కుమార్‌ను కలవడం విశేషమని తెలిపారు. అబ్బీ అవార్డుల్లో ఫిల్మ్‌లు, ఇంటరాక్టివ్ ప్రింట్‌లు కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్నాయని, కేఫ్ నీలోఫర్, మోనార్క్, ఎంఎస్ఆర్, ఎన్ఎస్ఎల్ వంటి కస్టమర్లకు బ్రాండ్ ఐడెంటిటీ, ప్రచార కార్యక్రమాలు చేస్తున్నామని, త్వరలో హైదరాబాద్‌కు అబ్బీ అవార్డులు తీసుకురాగలమనే నమ్మకం ఉందని పేర్కొన్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు

**- కార్పొరేటర్ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం**

**- సీనియర్ నాయకులు రామన్ గౌడ్ ఆధ్వర్యంలో పనుల పర్యవేక్షణ**

**- భక్తుల సౌకర్యార్థం మౌలిక సౌకర్యాల కల్పన**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : శ్రీవారి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలను దృష్టిలో పెట్టుకొని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ భక్తుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పనలో నిమగ్నమయ్యారు. శుక్రవారం కార్పొరేటర్ ఆదేశానుసారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ జిహెచ్ఎంసి సిబ్బందితో బాలాజీ భవన్ పరిసర ప్రాంతాలలో పనులను శరవేగంతో జరిపిస్తున్నారు. బాలాజీ భవన్ మెయిన్ రోడ్డు పై అసౌకర్యంగా ఉన్న ట్రీ కటింగ్, డ్రైనేజీ , మ్యానుహోల్స్ రిపైర్, వీధి దీపాల ఏర్పాటు, త్రాగు నీటి సౌకర్యం, వాహన పార్కింగ్, బీటీ రోడ్ల పనులు తదితరాలను దగ్గరుండి చూసుకున్నారు. వచ్చే నెల రెండు నుంచి ఏడు వరకు జరిగే బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు నగరవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు అశేషంగా తరలివస్తారని అన్నారు. వీరందరికీ అసౌకర్యం కలగకుండా శ్రీవారి దర్శన భాగ్యాన్ని కల్పించేందుకు కార్పొరేటర్ ఆధ్వర్యంలో తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తున్నామని అన్నారు. అశేషంగా తరలివచ్చి బ్రహ్మోత్సవాలను



తిలకించాలని కార్పొరేటర్ ఆదేశాను సారం సీనియర్ నాయకులు రామ గౌడ్ ఈ సందర్భంగా వెల్లడించారు.

# శ్రీ రామాలయం ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శివమ్మ కాలనీ లో శ్రీ రామాలయం 4వ వార్షికోత్సవం కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద గౌడ్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు గార్ల తో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎండి ఇబ్రహీం, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, జిల్లా గణేష్, రాజేష్ చంద్ర, కాశినాథ్ యాదవ్, ఆలయ చైర్మన్ రామచందర్, కాలనీ అధ్యక్షులు కె.నరసింహులు, సిద్దయ్య, జి.కృష్ణ, జి.అంజి, నవీన్, గిరి. సత్యం మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌కు మొదటి గ్లోబల్ అంబాసిడర్‌గా సుధా రెడ్డి నియామకం




హైదరాబాద్, మేజర్ న్యూస్: వచ్చే 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్ గ్రాండ్ ఫినాలే సందర్భంగా, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పరోపకారి, పారిశ్రామికవేత్త సుధా రెడ్డిని మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ యొక్క తొలి గ్లోబల్ అంబాసడర్‌గా ప్రకటించనున్నారు. ఇది ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ అందాల పోటీకి ఓ కొత్త దశ ప్రారంభాన్ని సూచిస్తోంది. మహిళల సాధికారత, సమాన అభివృద్ధి, సామాజిక సేవల పట్ల సుధా రెడ్డిగారి దీర్ఘకాలిక నిబద్ధతను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని అందజేస్తున్నారు. బ్యూటీ విత్ ఏ పర్పస్ అనే మిస్ వరల్డ్ సంస్థకు చెందిన చారిటబుల్ విభాగానికి గ్లోబల్ అంబాసడర్‌గా సుధా రెడ్డి నియమితులవ్వడంతో, ఆమె ప్రపంచవ్యాప్త మానవతా కార్యక్రమాలకు పురోగతి కలిగించడంలో కీలక పాత్ర పోషించనున్నారు. వివిధ దేశాలలోని మార్పును తేవడంలో స్ఫూర్తిదాయక కథనాలను ప్రపంచానికి తెలియజేయడంలో ఆమె సహకారాన్ని అందించనున్నారు. గ్లోబల్ అంబాసడర్‌గా ఉన్నత పదవితో పాటు, ఆమె మిస్ వరల్డ్ 2025 గ్రాండ్ ఫినాలేలో జడ్జ్ ప్యానెల్‌లో సభ్యురాలిగా కూడా వ్యవహరించనున్నారు. దీనివల్ల విజేత ఎంపికలో ఆమె దృష్టి, అనుభవం ఉపయోగపడనుంది.బ్యూటీ విత్ ఏ పర్పస్ గ్లోబల్ అంబాసడర్‌గా నేను నూతనంగా నియమితులైనందుకు గర్విస్తున్నాను. మార్పు కోసం పాటుపడుతున్న వ్యక్తుల పట్ల గౌరవాన్ని వ్యక్తపరిచేలా, మహిళల సాధికారత, పిల్లల విద్య, సమాజ అభివృద్ధికి పని చేసే కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తానని సుధా రెడ్డి అన్నారు. మిస్ వరల్డ్ చైర్పర్సన్ మరియు వ్యవస్థాపకురాలు జూలియా మర్లీ మాట్లాడుతూ సుధా రెడ్డి సమాజ సేవాపట్ల నిబద్ధత, దూరదృష్టి మాకు స్ఫూర్తిదాయకం. ఆమె సహకారంతో మేము ప్రపంచవ్యాప్తంగా మార్పును సృష్టిస్తూ, కొత్త తరం నాయకులను ప్రోత్సహించగలుగుతామన్నారు. 30 ఏళ్ల తర్వాత మిస్ వరల్డ్ పోటీ తిరిగి భారతదేశానికి రావడం విశిష్టమైన ఘట్టంగా నిలిచింది. ప్రపంచంలోని 100కు పైగా దేశాల నుంచి వచ్చిన డెలిగేట్స్ అందాన్ని, సంస్కృతిని, సేవాభావాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. 1972లో స్థాపించబడిన బ్యూటీ విత్ ఏ పర్పస్ మిస్ వరల్డ్ సంస్థ యొక్క మూల ఆధ్యాత్మికత. ఇది బాల ఆరోగ్యం, మహిళల హక్కులు, విద్య, ప్రకృతి విపత్తుల సహాయ కార్యక్రమాలను మద్దతు ఇవ్వడంలో ప్రధాన పాత్ర పోషిస్తోంది. సుధా రెడ్డి ప్రముఖ పారిశ్రామికవేత్త, ఫిలాంత్రోపిస్ట్, మరియు మెగా ఇంజినీరింగ్ %డ% ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్‌గా సేవలందిస్తున్నారు. ఆమె ఆధ్వర్యంలో మెయిల్ వివిధ రంగాలలో అభివృద్ధి చెందడమే కాకుండా, సామాజిక బాధ్యతకు ప్రాధాన్యత ఇచ్చింది. ఆమె స్థాపించిన సుధా రెడ్డి ఫౌండేషన్ పేదల విద్య, సాధికారతకు కృషి చేస్తూ, యునిసెఫ్ మరియు గ్లోబల్ గిఫ్ట్ ఫౌండేషన్ లాంటి సంస్థలతో కలిసి పని చేస్తోంది. ఆమె మెట్ గాలా, కేన్స్ ఫిలిం ఫెస్టివల్, పారిస్ ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా కూడా ప్రముఖంగా నిలిచారు

# ఘనంగా బిజెవైయం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ జన్మదిన వేడుకలు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బీజేవైయం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొరడాల నరేష్ ఆయనకు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లంగటి నరేందర్ రెడ్డి , బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు శ్రీనాథ్, హరీష్ రెడ్డి, కూకట్ పల్లి డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు అవినాష్ పటేల్, లోకేష్, సిద్దార్థ్, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# లైబ్రేరియన్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

● లైబ్రరీ సైన్స్ విద్యార్థుల డిమాండ్ ● ఎన్నికల ముందు నిరుద్యోగుల వెంట ఉన్న రియాజ్ తదితర విద్యావేత్తలు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు? అని నిరుద్యోగుల ఆగ్రహం! ● 1000లైబ్రేరియన్ పోస్టులు భర్తీ చేస్తామని, ఇతర ఉద్యోగాల భర్తీకోసం కృషి చేస్తామన్న రియాజ్ ఎక్కడ? అని విద్యార్థుల సూటిప్రశ్న!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : జాబ్ క్యాలెండర్ ,13 డిపార్ట్‌మెంట్ల నోటిఫికేషన్లు వేయాలంటూ తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. జూన్2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలోపు ప్రభుత్వం స్పందించకుంటే సకల జనులు సమ్మె తరహాలో మరో తెలంగాణ ఉద్యమం ఉద్యోగసాధనాలకోసం జరుగుతుందని నిరుద్యోగ యువత నినదించారు. ప్రభుత్వ పాఠశాలలు,ప్రభుత్వ డిగ్రీ, యూనివర్సిటీ, గురుకుల కాలేజీలు తదితర విద్యాసంస్థలో లైబ్రేరియన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్‌సాకుతో వాయిదాపడ్డ అన్ని ఉద్యోగనియామకాలు జరపాలని కోరారు.గురుకుల పాఠశాలలు, కస్తూరిబా బాలికల పాఠశాలలు, మోడల్ స్కూళ్లల్లో లైబ్రేరియన్ పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగులు, లైబ్రరీ సైన్స్ విద్యార్థులు కోరారు .రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు లైబ్రేరియన్ పోస్టులను వెంటనే భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని అది అమలు కాలేదని, రియాజ్ తో పాటు పలువురు విద్యావేత్తలు నిరుద్యోగుల పక్షాన ఎన్నికల ముందు నిలబడి ఇప్పుడు కానరావడం లేదని ఆవేదన ఆగ్ర హం వ్యక్తం చేసారు. 1000పోస్టులు భర్తీ చేస్తామని చెప్పిన రియాజ్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు.పాఠశాలలు,ప్రభుత్వ విద్యాసంస్థలు, జూనియర్ ,డిగ్రీకళాశాలలు, యూనివర్సిటీల్లో లైబ్రేరియన్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నారు.లైబ్రరీసైన్స్ చేసిన విద్యార్థులు రాష్ట్రంలో అధికంగా ఉన్నారని లైబ్రేరియన్ , లైబ్రరీల్లో ఇతర పోస్టులను వెంటనే భర్తీచేయాలని విద్యార్థులు కోరారు.లైబ్రేరియన్స్,ఎలక్ట్రిసిటీ, సివిల్ ,ఇరిగేషన్, విద్యాసంస్థలు, గ్రూప్ 1,గ్రూప్ 2 ,హెల్త్, మొదలైన 13ప్రభుత్వ విభాగాల్లో 2లక్షలకు పైగా ఉద్యోగాలు ఉన్నాయని వాటినిభర్తీ చేయాలని, నోటిఫికేషన్ ఇవ్వాలని విద్యార్థులు కోరారు.నిరుద్యోగ జేఏసీ క న్వీనర్ మోహన్‌లాల్‌నాయక్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద ఈ ధర్నాజరిగింది.

# జీహెచ్ఎంసీ కమిషనర్, జలమండలి ఎండీ జాయింట్ ఇన్‌స్పెక్షన్

● యాకుత్పుర ఎమ్మెల్యేతో కలిసి నియోజకవర్గంలో పర్యటన ● మౌలానా చిల్లా ప్రాంతంలో మురుగు సమస్య కట్టడికి కార్యచరణ
● ఇరుశాఖలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయం.

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):యాకుత్పుర శాసనసభ నియోజకవర్గంలో మురుగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి ఇరుశాఖల ఆధ్వర్యంలో సంయుక్త కార్యచరణ చేపట్టనున్నారు. నియోజకవర్గం మౌలానా చిల్లా ప్రాంతంలోని గంగానగర్ నాలా పరివాహక ప్రాంతంలో వర్షాకాలంలో మురుగునీరు నివాసాలకు చేరి ఈ ప్రాంత నివాసులు పలు ఇక్కట్లు పడుతున్నారు. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమీషనర్ కర్ణన్, స్థానిక శాసన సభ్యుడు జాఫర్ హుస్సేన్ కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు.ఈ ప్రాంతంలో రోడ్డు విస్తరణ, జీహెచ్ఎంసీ ప్రాజెక్టు విభాగం చేపట్టిన నాలా విస్తరణ పనుల కారణంగా సమీప ప్రాంతాలలో జీహెచ్ఎంసీ చిన్న చిన్న రెయిన్వాటర్ డ్రైన్లు, జలమండలికి సంబంధించిన సీవరేజ్ లైన్లలో పూడిక పెరిగి వార్షాల సమయంలో మురుగు సమస్య తీవ్రమైంది. ఈ సమస్య పరిష్కారానికై స్థానిక ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ చొరవతో జలమండలి ఎండీ, జీహెచ్ఎంసీ కమీషనర్ సంబంధిత అధికారులతో కలిసి ఏకకాలంలో నాలాలు, సీవరేజ్ లైన్లలోని పూడికతీత పనులు చేపడితే ఓ మేరకు సమస్య తీరినట్టేనని అంచనా వేశారు. అలాగే కొన్ని ప్రాంతాలలో ఇంటికింద భాగంనుంచి ప్రవహించే నాలాలు ఉన్నట్లు గుర్తించారు.ఈ నాలాల పనులు చేపట్టడానికి సాధ్యసాధ్యాలను పరిశీలించాలని ఇరుశాఖల అధికారులను సూచించారు. అలాగే నాలా విస్తరణ పనుల సమయంలోని సమాంతరంగా జలమండలి సీవరేజ్ లైన్ల నిర్మాణం సైతం పూర్తి చేయాలని



జలమండలి అధికారులకు ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. అలాగే నిర్మాణ సమయంలో సీవరేజ్ ఫ్లోకు అనుగుణంగా సీవరేజ్ లైన్ల లెవల్ మ్యాచ్ అయ్యేలాగా జాగ్రత్త వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జలమండలి ఆపరేషన్ డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, సీజీఎంలు నాగేంద్ర, వినోద్ భార్గవ, జీఎంలు సంతోష్కుమార్, శ్యామ్సుందర్ నాయక్, అశోక్లతో పాటు జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వనస్థలిలో వస్త్ర ప్రియులను ఆకట్టుకుంటున్న ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ ఎక్స్ పో

**నాణ్యమైన వసాత్రలు - హస్తకళా నైపుణ్యంతో తయారైన ఆభరణాలు - సరసమైన ధరలు**

**నాణ్యత - నమ్మకం మా పత్త్రేకత ఎగ్జిబిషన్ అధ్యక్షులు అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్**




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం గణేష్ టెంపుల్ – రైతు బజార్ రోడ్డులోని వనస్థలిపురం క మ్యూనిటీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా కమ్ ఎగ్జిబిషన్ వస్త్ర ప్రియులను ఆకట్టుకుంటుంది. ప్రదర్శనలో పేరు గాంచిన నాణ్యమైన చేనేత వస్త్రాలు, హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభర ణాలు అందుబాటులో ఉన్నాయి. మహిళల ఫ్యాషన్ ప్రాధాన్యతలకు అనుగుణంగా తయారు చేసిన రెడీ మెడ్ వస్త్రాలు ఎగ్జిబిషన్‌లో ఉన్నాయి. ఎగ్జిబిష న్‌లో మంగళగిరి, ఉప్పా డ, వెంకటగిరి శారీస్, భాగల్ పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాం తావర్క్ శారీస్, హ్యా ండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్‌ఫ్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు తదితర ఆకర్షణీయమైన వస్తువలు ఎగ్జిబిషన్‌లో ఉన్నాయని ఎగ్జిబిషన్ అధ్యక్షులు అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు. అందమైన గాజుల నుండి సున్నితమైన ఉంగరాల వరకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆధునిక సమకాలీన పరిస్థితుల సారాంశాన్ని సంగ్రహించి అత్యుత్తమ నాణ్యతతో రూపొందించబడిన సున్నితమైన, క్లిష్టమైన డిజైన్లతో తయారు చేసిన ఆభరణలు ప్రదర్శనలో ఉన్నాయని, వస్త్రాభిమా నులు, వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.




# ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన స్కేటర్ అనుపోజు కాంతిశ్రీ





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నేరేడ్ మెట్ కు చెందిన బీజేపీ సీనియర్ నాయకురాలు, ప్రముఖ న్యాయవాధి ప్రసన్నకుమారి మేనకోడలు అనుపోజు కాంతిశ్రీ స్కేటింగ్లో ఆర్టిస్టిక్ రోలర్ అంతర్జాతీయ పతక విజేత. శుక్రవారం ఆమె, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. కాంతిశ్రీ దక్షిణ కొరియాలో జరిగిన 20 వ ఆసియా ఛాంపియన్షిప్లో ఆమె భారతదేశం తరువున ప్రాతినిధ్యం వహిస్తోంది.ఈ సందర్భంగా తను సాధించిన విజయాలు పతకాలు ఎంపీ రాజేందర్ కీ, ఆమె వివరించారు. ఆమెను ఎంపీ అభినం దించారు. దేశానికి ఇలాంటి యువ క్రీడాకారులు మంచి పేరు తీసుకుని వస్తున్నారని కాంతి శ్రీని అభినందించారు. ఆమె మరెన్నో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పార్కును పర్యవేక్షించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం లోని మనసురాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలో ఉన్న బాలాజీ నగర్, కెవిఎన్ రెడ్డి కాలనీలకు సమీపంలో అందుబాటులోకి తీసుకొచ్చిన పార్కును జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి శుక్రవారం పర్యవేక్షించారు. కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి పార్కులోని సౌకర్యాలపై అరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్కు అందుబాటులోకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్కు చుట్టూ విద్యుత్ దీపాలు, వర్షపు నీరు వృాఎథా కాకుండా హార్వెస్టింగ్ పాయింట్ను, పరికరాల కింద రబ్బర్ ఫ్లోర్ ని కూడా ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ దృాఎష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కార్పొరేటర్ ప్రజల వారీగా సమస్యలు పరిష్కరించే నీవు కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మోహన్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, రంగారెడ్డి, సౌరయ్య, వెంకటరెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 6న సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలు

## కొప్పరపు వెంకటరావు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః శ్రీనటరాజ గాన కళావేదిక ఆధ్వర్యంలో ఈనెల 6న సా.5గం.లకు త్యాగరాయగానసభలో 74వ సినీసంగీత విభావరి నిర్వహించనున్నారు.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు 'కళాబంధు'కొప్పరపు వెంకటరావు ఈమేరకు ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.స్నేహబంధము, ఎంత మధురమూ..శీర్షికన ఈ పాటలు పండుగ ఉంటుందని తెలిపారు. శారద,అ నురాధ,భువన రాధారాణి, లక్ష్మీగోపాల్,సిరి ,సుజాత,వె ంకటరమణ, మంజుల,వేణుగోపాల్,రామకృష్ణ మారుతీరావు,రఘునాథశర్మ, రాజేశ్‌రెడ్డి .ప్రభాకర శాస్త్రి,,ఆర్.రామ్మూర్తి,,కే.సుబ్బిరెడ్డి –పాటలను ఆలపిస్తారని తెలిపారు.క ళావీఎస్‌జనార్ధన మూర్తి, డా.మల్లెపూల వెంకటరమణ, ,చంద్రశేఖరరావు,డా.వేలూరి రామకృష్ణారావు,ఆర్ .రాజారంగారావు, ఆర్.విజ యలక్ష్మి,ఆర్.విజయభారతి –అతిథులుగా పాల్గొంటారని నిర్వాహకులు కొప్ప రపు తెలిపారు.సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా ఈ వేడుక ఉంటుందన్నారు.

# భక్తిశ్రద్ధలతో ..భారతీయ ప్రజా విజయోత్సవ పుష్కర మేళ

- ఇద్దరు భారత మహిళ పైలెట్ల సత్తా ప్రపంచానికి తెలిసింది - కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఆపరేషన్ సింధూర కార్యక్రమం భారత్ దేశం సత్తా చాటిందని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. ఆపరేషన్ సింధూర కార్యక్రమం విజయవంతాన్ని పురస్కరించుకుని గురువారం రాత్రి గౌతంనగర్ డివిజన్ లోని లక్ష్మీసాయి గార్డెన్ లో ' భారతీయ ప్రజా విజయోత్సవ పుష్కర మేళా' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని "శ్రీ లలితా సహస్ర నామ స్తోత్రం", "హనుమాన్ చాలీసా", "సౌందర్యలహరి"పారాయణం చేశారు. ఈ కార్యక్రమానికి హజరైన కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మాట్లాడుతూ...భారత్ సైన్యం పాకిస్థాన్ ఉగ్రమూకల పీచమణచడంతో పాటు, ప్రపంచానికి తన సత్తా మరో మారు చాటిందని , ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ లో ఇద్దరు మహిళ పైలట్లు వీరోచిత పోరాటం అభినందనీయ మన్నారు. భారత మహిళల సత్తా ఏంటో ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి తెలిసి వచ్చిందిమని ఇది మహిళలు అందరికీ గర్వకారణమని కార్పోరేటర్ సునీత రాము యాదవ్ కొనియాడారు.

# గద్దర్ అవార్డులను రద్దు చేయాలి .. : తెలంగాణ సినిమా వేదిక (టీసీవి) డిమాండ్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :సినిమా రంగంలో గద్దర్ పేరిట ఏర్పాటు చేసిన అవార్డును వెంటనే రద్దు చేయాలని తెలంగాణ సినిమా వేదిక నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో గద్దర్ పేరిట అవార్డ్స్ అంశం పై మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ సినిమా వేదిక కో కన్వీనర్ మోహన్ బైరాగి అధ్యక్షతన జరిగిన సమావేశంలో టి సి వి గౌరవ అధ్యక్షులు తుమ్మల ప్రపుల్ రామ్ రెడ్డి, సినీ దర్శకులు ఎండి రఫీ, సీనియర్ జర్నలిస్ట్ స్త్రై బాబా, టి సి వి రాష్ట్ర కన్వీనర్ లారా, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు సుధాకర్ తదితరులు మాట్లాడారు...తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డుల ప్రకటన ఆంధ్ర పెద్దల కనుసన్నల్లో జరిగిందని అన్నారు. 2014 నుండి చేసిన అవార్డుల ఎంపిక సరైందికాదని, ఈ అవార్డులను వెంటనే రద్దుచేసి, తెలంగాణ సినిమాలకె గద్దర్ ఫిలిం అవార్డులు ఇవ్వాలని వక్తలు డిమాండ్ చేశారు.సినిమా అవార్డుల ఎంపికలో ఆంధ్ర వాళ్ళు ఉండడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.తెలంగాణ కవులు కళాకారులు, సినిమా రచయితలు , ఆర్టిస్టులు అందరూ తెలంగాణ సినిమాకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని వారు డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11



సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు తెలంగాణ సినిమా రంగం విభజన జరగలేదని, తెలంగాణ ఫిలిం ఛాంబర్ కు కోరలు లేకుండా చేశారని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సినిమాకు జరుగుతున్న అన్యాయం గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోతే తగిన గుణపాఠం చెబుతామని వారు అన్నారు. ఈ సమావేశంలో లో మురళీధర్ దేశపాండే, పంజాలా శ్రవణ్ గౌడ్, రవి,హరి, అరుణ, సుజి, ప్రసాద్, బాలు నాయక్ నర్సిమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్య సేవలకు సహకారం

## మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన లాలాగూడ నివాసి వసంత, తుకారాం గేట్ నివాసి మణెమ్మలు అనారోగ్యంతో సతమతమవుతున్న దశలో సమాచారం అందుకున్న స్థానిక శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ వారికి 3 లక్షల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎల్.ఓ.సి. పత్రాలను సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమవంతు సహకారాన్ని అందిస్తున్నామని పద్మారావు గౌడ్ అన్నారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సీతాఫలమండిలోని తమ కార్యాలయాన్ని సూచించారు. వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో రోగులు చికిత్స పొందేందుకు వీలుగా ఈ పత్రాలను అందించామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

# ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ఎక్కిన తెలంగాణ డాక్టర్లు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం కూకట్ పల్లి కి చెందిన పదిమంది డాక్టర్లతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డాక్టర్ వంశీ రెడ్డి తన డాక్టర్ల బృందంతో కలిసి నేపాల్ దేశం నుండి ట్రెక్కింగ్ చేస్తూ ఎవరెస్టు బేస్ క్యాంప్ చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 29వ తేదీ ఎవరెస్టు డే ను పురస్కరించుకొని నేల మట్టం నుండి ఎవరెస్టు బేస్ క్యాంప్ 5364 మీటర్లు ఎక్కగా అక్కడి నుండి కాలపత్తర్ 5555 మీటర్ల ఎత్తు ఎక్కామని తెలిపారు. ఎవరెస్టు డే సందర్భంగా చేరుకున్నందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎవరెస్టు శిఖరము ఎక్కే బేస్ క్యాంప్ వద్ద జాతీయ జెండాను ఎగరవేసేందుకు అక్కడకు చేరుకున్నట్లు ఫోన్ లైన్లో తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేదర్ వంశీధర్, డాక్టర్ ప్రదీప్ రెడ్డి, డాక్టర్ కమలాకర్, డాక్టర్ పవన్, డాక్టర్ రమేష్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ శివ, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తానా ఇంటర్నేషనల్ ఫోరమ్‌లో కజకిస్తాన్ గౌరవ కాన్సల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కజకిస్తాన్ గౌరవ కాన్సల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ కజకిస్తాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన ఆస్తానా ఇంటర్నేషనల్ ఫోరమ్ 2025లో పాల్గొన్నారు. కజకిస్తాన్ ఉప ప్రధాన మంత్రి సెరిక్ జుమాంగారిన్ ఆహ్వానం మేరకు హాజరై, అధ్యక్షుడు కాసిం జొమార్ట్ టొకాయేవ్ ప్రారంభించిన ఈ ఫోరమ్లో 'మనసులను కలుపుతూ - భవిష్యత్తును నిర్మించాలి' అనే ఇతివృత్తంతో 50 దేశాల నుంచి 5,000 మంది ప్రతినిధులు, 80కి పైగా రాష్ట్రాధినేతలు, మంత్రులు, సీఈఓలు చర్చల్లో పాల్గొన్నారు. గ్లోబల్ సెక్యూరిటీ, సుస్థిర అభివృద్ధి, ఆర్థిక పరివర్తన, వాతావరణ మార్పులపై చర్చ జరిగింది.డాక్టర్ నాసిర్ అలీ ఖాన్ మాట్లాడుతూ, ఈ ఫోరమ్ అంతర్జాతీయ భాగస్వామ్యాలను, న్యాయ సమ్మతమైన భవిష్యత్తును నిర్మించడంలో కీలకమైనదని, భారత్-కజకిస్తాన్ సంబంధాలను బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తానని తెలిపారు. ఆస్తానా విమానాశ్రయ ఛైర్మన్ యూసఫ్ అల్ జావ్దర్‌తో సమావేశంలో, హైదరాబాద్-కజకిస్తాన్ మధ్య డైరెక్ట్ విమానాలు, వాణిజ్యం, పర్యాటక రంగాల అభివృద్ధిపై చర్చించారు. 1.1 బిలియన్ డాలర్ల పెట్టుబడితో విమానాశ్రయ విస్తరణకు టెర్మినల్ హోల్డింగ్ యూఏఈతో 25 ఏళ్ల ఒప్పందం కుదిరింది.

# తెలంగాణా చెస్ అకాడమీ నిర్వహించిన చెస్ పోటీలలో సత్తా చాటిన ఏకాగ్ర చెస్ అకాడమీ క్రీడాకారులు



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : తెలంగాణా చెస్ అకాడమీ, ఐక్యూ చెస్ అకాడమీ నిర్వహించిన చెస్ టోర్నమెంట్స్ లో ఏకాగ్ర చెస్ అకాడమీ క్రీడాకారులు సత్తాచాటి ఛాంపియన్స్ గా నిలిచారని అకాడమీ చీఫ్ కోచ్ చైతన్య సురేష్ తెలిపారు. శుక్రవారం జూబ్లీహిల్స్ రోడ్ నెం-11లోని ఏకాగ్ర చెస్ అకాడమీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఛాంపియన్ షిప్ టోర్నమెంట్స్ కు సంబం ధించిన వివరాలను వెల్లడించారు. తెలంగాణా చెస్ అకాడమీ నిర్వహించిన టోర్నమెంట్లో అండర్-9 గర్ల్స్ విభాగంలో అన్వ రంగినేని ఛాంపియన్ గా నిలవగా, యంగెస్ట్ ప్లేయర్ గా శ్యాన్ నిలవగా, ఐక్యూ చెస్ అకాడమీ నిర్వహించిన టోర్నమెంట్లో అండర్ 13 బాయ్స్ లో చరణ్ అశ్విన్ ఛాంపియన్ గా నిలిచాడని తెలిపారు. అకాడమీలో సీఈఓ సందీప్ నాయుడు, చీఫ్ కోచ్ చైతన్యల శిక్షణ, ఎత్తుకు పై ఎత్తులను ఎలా వేయాలి, మైండ్ గేమ్ ఎలా ఆడాలని పలు అంశాలపై తీసుకున్న శ్రద్ధతో ఛాంపియన్ గా నిలిచామని, గ్రాండ్ మాస్టర్స్ అవ్వడమే తమ లక్ష్యమని విజేతలు పేర్కొన్నారు. వరల్డ్ నెంబర్ టూగా మా అకాడమీ విద్యార్థిని నిలిచిందని, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మా అకాడమీ క్రీడాకారులు ఛాంపియన్స్ గా నిలవడం సంతోషంగా ఉందని చీఫ్ కోచ్ చైతన్య తెలిపారు.

# సీసీ రోడ్‌ను పరిశీలించిన అధికారులు

## నేటి నుంచి వాహనాల రాకపోకలకు అనుమతి : ఈఈ లక్ష్మణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ నుంచి లైఫ్ స్ప్రింగ్ ఆసుపత్రి వరకు ఇటీవల నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. శుక్రవారం మల్కాజిగిరి సర్కిల్ ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్ తో కలిసి గోపాల్ నగర్, మౌలాలి కమాన్ రోడ్ లో పర్య టించారు. ఈ రోడ్ పనులు పూర్తి కావడంతో వాహనదారులు, స్థానికుల ఇబ్బందులను గుర్తించి వెంటనే వాహనాల రాకపోకలకు అనుమతినివ్వాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇబ్రహీం, గౌలీకర్ శైలేందర్, లియాసత్ అలీ కోరారు. దీనికి స్పందించిన ఈఈ లక్ష్మణ్, వాహనాల రాకపోకలకు అనువుగా సీసీ రోడ్ అందుబాటులోకి తీసుకుని రావాలని సదరు కాంట్రాక్టర్ ను ఆదేశించారు.



గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్‌లో

# సి.సి.కెమెరాలను ప్రారంభించిన స్థానిక ఇన్‌స్పెక్టర్ బైరి రాజు

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్‌: గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సి.సి.కెమెరాల ప్రారంభోత్సవ వేడుకల్లో గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బైరి రాజు పాల్గొని సి.సి. కెమెరాలను లాంఛనంగా ప్రారంభించారు.

# ఘనంగా అహల్యా బాయి జయంతి వేడుకలు

## పారుశుద్ధ్య కార్మికులకు చీరలు, పండ్లు పంపిణీ



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. మహరాణి అహల్యా బాయి హోల్కర్ అనుసరించిన పోరాట పటిమ నేటి మహిళలకు దిశనిర్దేశంగా నిలుస్తుందని బీజేపి పార్టీ రాష్ట్ర నాయకులు చింతల రాంచందర్ రెడ్డి కొనియాడారు. అహల్యా బాయి జయంతి వేడుకల్లో భాగంగా ఆ పార్టీ మెడికల్ సెల్ కన్వీనర్, ఈశ్వరి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్ష్యురాలు డా.గాయత్రి దేవి ఆద్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కమలం పార్టీ రాష్ట్ర ,నగర నాయకులు పాల్గొని అహల్యా బాయి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాయత్రి దేవి మాట్లాడుతూ 1725 సంవత్సరములో మహారాష్ట్ర అహ్మద్‌నగర్‌లో జన్మించి హోల్కర్ సామ్రజ్యం రాణిగా ఉన్నా అహల్యా బాయి ఎలాంటి ఆరంబడాలు అనుభవించకుండ ప్రజా శ్రేయస్సుకోసం విరోచిత పోరాటాలు చేయడంతో పాటు ఇండోర్, మహేశ్వరం, కాశి లాంటి ఎన్నో చోట్ల హిందూ ఆలయాలు, ఘాట్ నిర్మించి హిందూ సమాజానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అనంతరం ఆహుతుల చేతుల మీదుగా మున్సిపల్ మహిళా సిబ్బందికి చీరలు, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో లంకాల దీపక్ రెడ్డి, కుంబాల గంగ రాజు, కిలారి మనోహర్, ప్రేంకుమార్, కొలను సత్యనారాయణ, అట్లూరి రామకృష్ణ , బండారు ప్రశాంత్, అనంత లక్ష్మీ , నగేష్ , ఈశ్వరి ఫౌండేషన్ డైరెక్టర్ ఆదిత్య, డివిజన్ నేతలు రాజేష్ , విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్‌కు అర్హత సాధించిన చిన్నారులకు అభినందనలు

ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. హైదరాబాద్ జిల్లా జూనియర్ అథ్లెటిక్ పోటీలలో తమ సత్తా చాటి జూన్ 1న జింఖానా గ్రౌండ్‌లో జరుగు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొనడానికి అర్హత సాధించిన చిన్నారులను సామాజిక సేవ నాయకులు, విద్యుత్ శాఖ యూనియన్ నేత కళ్యెం శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ జిల్లా పరిధి అథ్లెట్ ఛాంపియన్ షిప్ పోటీలో తమ వద్ద ఉచిత శిక్షణ పొందుతున్న కే.దీప మొదటి స్థానం, జే.దేదీప్ రెండవ స్థానంలో నిలువడంతో పాటు రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్‌కు అర్హత సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని జీటీఎస్ కాలనీ ప్లేగ్రౌండ్‌లో కోచ్ అనిల్ అయ్యప్ప శుక్రవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళ్యెం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు అందజేసి అభినంధించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఉన్న కళను పదిమందికి పంచాలన్న తలంపుతో అనిల్ అయ్యప్ప గత ఐదు సంవత్సరాలుగా పిల్లలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం ఎంతో



గొప్ప విషయం. ఇక్కడ శిక్షణ పొందిన చిన్నారులు నేడు నగరం,రాష్ట్రం దాటి దేశ పరిధిలో జరుగుతున్న అథ్లెట్ పోటీలలో తమ సత్తా చాటుతున్నారంటే కోచ్ కృషి ఫలితమే అంటు అయ్యప్పను అభినందించారు.

## బాక్స్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి: కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ లో వివిధ కాలనీలలో బాక్స్ డ్రైనేజీ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని కార్పోరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు.శుక్రవారం సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పలువురు కార్పొరేటర్లు హజరై, తమ డివిజ న్‌లలో ఎదుర్కొంటున్న సమస్యలను జోనల్ కమిషనర్ రవికిరణ్ దృష్టికి తీసుకెళ్లా రు. ఈ సందర్భంగా మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత యాదవ్ మాట్లాడుతూ..దీన్ దయా ల్ నగర్, సంతోషీమాత గుడి, సాయినాధా పురం నుండి బండచెరువు వరకు కొత్తగా బాక్స్ డ్రైన్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.దీనికి స్పందించిన జోనల్ కమిషనర్ మాట్లాడుతూ.. కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ప్రతిపాదించిన పనులకు, ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా శానిటేషన్ కి సంబంధించిన ఎస్ఎఫ్ఏ లు బాగా వృాఎద్ధులు అయిపోతే వాళ్ల కుటుంబంలోని పిల్లలకే ఉద్యోగం ఇవ్వడం కాకుండా, యువకులు పనిచేయగల సత్తా ఉన్న నిరుద్యోగ యువత కు ఉద్యోగ అవకాశం కల్పించాలని మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ కోరారు

## విజేతల జాబితా విడుదల చేసిన కాలుష్య నియంత్రణ మండలి

సనత్ నగర్,మేజర్ న్యూస్: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు.మే 21 నుంచి 23 వరకు సనత్ నగర్ లోని మండలి ప్రధాన కార్యాలయంలో జరిగిన పోటీల్లో పాల్గొన్న విజేతల పేర్లను మండలి అధికారులు శుక్రవారం విడుదల చేశారు. పెయింటింగ్,డ్యాన్స్,స్కిట్ పోటీలను నిర్వహించామని వారు పేర్కొన్నారు.వాటిల్లో భాగంగా ప్లాస్టిక్ కాలుష్యం,భూకాలుష్యం,ఇంధన పరిరక్షణ,పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై దృష్టి సారించామన్నారు.విజేతలకు జూన్ 5న తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయంలో జరిపే ప్రత్యేక కార్యక్రమంలో బహుమతుల ప్రదానం జరుగుతుందని వెల్లడించారు.



# నల్ల పోచమ్మకు ప్రత్యేక పూజలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ హయత్ నగర్ బ్రాంచ్ లో ని వర్ధనహర్ కాలనీలో నల్ల పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం స్థానిక కార్పొరేటర్ బొక్కుల నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయ కమిటీ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ అమ్మవారి పూజల్లో పాల్గొన్నారు. అనం తరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులు, ప్రతి ఒక్కరి కృాఎషితో ఆలయాన్ని నిర్మించుకున్నందుకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 'ముద్రమంజీరం' కోసం ఎంట్రీల ఆహ్వానం-విజయమాధవి

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ముద్రమంజీరం-2 నిర్వహిస్తున్నామని విజయమాధవి సాంస్కృతిక అకాడమీ డైరెక్టర్ విజయమాధవి, విధిసాయిజ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. ఏప్రిల్22న రవీంద్రభారతిలో జరిగే ముద్రమంజీరం-2 నృత్యపండుగకు ఎంట్రీలను విద్యార్థులు ,నృత్యగురువులనుండి ఆహ్వానిస్తున్నామన్నారు. కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, ఆంధ్రనాట్యం, కథక్, సంప్రదాయ జానపదం, పాటలు, శాస్త్రీయ సంగీతం విభాగాల్లో ఈ ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు.74162 73368 నెంబర్‌కు సంప్రదించాలని విజయమాధవి,విధిసాయిజ తెలిపారు.

## అంజన్ కుమార్‌కు శుభాకాంక్షలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: టీపీసీసీ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా నియమితులైన అంజన్ కుమార్ యాదవ్ శుక్రవారం టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన అంజన్ కుమార్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రముఖులకు వైశ్య అచీవర్స్ అవార్డుల ప్రదానం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన 18 మంది ప్రముఖులకు అతిధుల చేతుల మీదుగా వైశ్య అచీవర్స్ అవార్డులు ప్రధానం చేశారు. ఈ మేరకు శుక్రవారం అన్వయ కన్వెన్షన్ లో వైశ్య అచీవర్స్ అవార్డుల చైర్మన్ మడిపడిగె రాజు అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రధానోత్సవానికి ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, బండారు సుబ్బారావు, ఎమ్మెల్సీ బొగ్గారవు దయానంద్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాలువ సుజాత, పద్మశ్రీ బ్రహ్మానందం, సినీనటి ఐశ్వర్య రాజేష్ ,విశిష్ట ఆనంద్, వర్చుసా వెంకట్, కులకర్ణి, మణిదీప్ తదితరులు పాల్గొని అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా అందరిని ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో అవార్డుల కమిటీ డైరెక్టర్ ఎం నరేష్, నీలిమ ,కళ్యాణి, పి శివకుమార్, సతీష్ ,రవి, జగన్, ఆనంద్, సునీల్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి శ్రీధర్ బాబుకు కార్పోరేటర్ రాగుల శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంత్రి పుట్టిన రోజును పురస్కరించుకొని వారి నివాసంలో కలిసన కార్పొరేటర్ పుష్పగుచ్చాలు అందజేశాసి శాలువాతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

# సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రత్యేక హోదా కల్పించాలి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసిన లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు పవన్ కుమార్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రత్యేక హోదా కల్పించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లష్కర్ జిల్లా సాధన సమితి గురువారం నాడు లేఖ రాసింది.. అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ మరియు కమిటీ సభ్యులు ఈ లేఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖను రిజిస్టర్ పోస్ట్‌లో పంపారు. 1959 వరకు ప్రత్యేక కార్పొరేషన్ గా కొనసాగిన సికింద్రాబాద్ ను 1960లో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం జరిగింది. అప్పటినుంచి సికింద్రాబాద్ ప్రాంతంలో వసూలైన నిధులు మరొక ప్రాంతానికి తరలిపోవడం ప్రారంభమైంది. అనంతరం హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసి గా విస్తరించడం జరిగింది. ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించిన కూడా కేవలం అభివృద్ధి చెందుతున్న గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, హైటెక్ సిటీ ప్రాంతాలకు తరలివెళుతున్న విషయం సికింద్రాబాద్ ప్రజలను తీవ్ర మనస్థాపానికి గురిచేస్తుంది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరానికి ఎన్ని నిధులు కేటాయిస్తున్నా అవి సికింద్రాబాద్ ప్రజలకు అందడం లేదు.. ముఖ్యమంత్రి ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేయడం, శివారు మున్సిపాలిటీ లను జీహెచ్ఎంసి లో కలపడం లాంటి చర్యలు సికింద్రాబాద్ ప్రజలను మరింత ఆందోళన కు గురిచేయడం జరిగిందని. కావున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ ప్రజల కోరిక మేరకు సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రత్యేక హోదా కేటాయించి ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించి సికింద్రాబాద్ ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# ఉత్తమ సోలార్ బ్రాండ్ ఆఫ్ ఇయర్ అవార్డు పొందిన కోసోల్ ఎనర్జీ.. పూర్తిగా స్వదేశీ బ్రాండ్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్రస్తుతం దేశంలో సోలార్ ఎనర్జీ ప్రాచుర్యం పొందుతోంది. ప్రజల నుంచి స్వీకరణను చూస్తున్న ఈ రంగంలో గుజరాత్ కేంద్రంగా పనిచేస్తున్న కోసోల్ ఎనర్జీ తన సత్తా చాటుకుంది. రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో కంపెనీ ప్రఖ్యాత బీఏఆర్సీ ఏషియా అందించే 'బెస్ట్ సోలార్ బ్రాండ్ ఆఫ్ ది ఇయర్ 2025' అందుకుంది. దీంతో భారత రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో కంపెనీ ప్రస్థానం వేగంగా కొనసాగుతోంది.

బ్రాండ్ అవార్డును గోవా ప్రభుత్వంలోని కార్మిక %ڤ% ఉపాధి కమిషనర్ శ్రీ ఆగ్నెలో ఫెర్నాండెజ్, హెరాల్డ్ గ్లోబల్ పబ్లిషింగ్ డైరెక్టర్ శ్రీమతి చైతీ సేన్ కోసోల్ ఎనర్జీకి అందించారు. కంపెనీ తన ప్రయాణంలో కేవలం భారతదేశంలోనే కాకుండా అమెరికాతో సహా ప్రపంచ దేశాల్లో అనేక ప్రఖ్యాత ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రసిద్ధి చెందింది. ఈ అవార్డును పొందటం తమకు ఎంతో గౌరవంగా ఉందని, ఈ విజయం తమ బృందం నిరంతర శ్రమకు, భాగస్వాముల విశ్వాసానికి, కస్టమర్ల మదత్తు వల్లే దక్కిందని కంపెనీ సీఎండీ కల్పేష్ కల్థియా అన్నారు. ఈ రంగంలో నాణ్యత విషయంలో తమ ప్రయత్నం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ప్రస్తుతం 3.1 %+ఔజూ% తయారీ సామర్థ్యం కలిగిన కంపెనీ ఇటీవల 620 %+ఔజూ% అత్యంత సమర్థవంతమైన సోలార్ ప్యానెల్స్



లాంచ్ చేసింది. కంపెనీ తన ప్రస్థానాన్ని 40 ఏళ్లుగా కొనసాగిస్తూ దాదాపు 10 లక్షల కస్టమర్లను చేరుకుని వారి పవర్ అవసరాలను తీర్చుతోంది. కంపెనీ ప్రస్తుతం వ్యవసాయ రంగంలో సోలార్ పంపులు, సోలార్ డ్రయ్యర్లు, సోలార్ కుక్కర్లు వంటి ఉత్పత్తులతో రైతులకు అండగా నిలుస్తోంది. ప్రస్తుతం సంస్థ సన్ రే, కొరామ్ కింద వివిధ ఉత్పత్తులను మార్కెట్లో అందుబాటులో ఉంచింది. క్లీన్ ఎనర్జీ రంగంలో స్వదేశీ సంస్థగా ఎదిగిన కోసోల్ ఎనర్జీ ప్రస్తుతం నాలుగు దశాబ్దాల శ్రమకు ఫలితాలను చూస్తోంది.

# శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వచ్చేనెల రెండు నుంచి ఏడు వరకు శ్రీవారి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభిస్తున్నామని టీటీడీ ఆలయ ఈవో రమేష్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం లిబర్టీ, టిటిడి అనుబంధ బాలాజీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆలయ అధికారులు కృష్ణమాచార్యులు ,శ్రీనివాస ప్రభు, రమేష్, త్రినాధ్ బాబు, హరికృష్ణ, మాజీ టీటీడీ లోకల్ అడ్వైజరీ బోర్డు సభ్యులు భీశ్వ రవి లతో కలిసి ఈవో రమేష్ బాబు మాట్లాడారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా ఆరు రోజులపాటు జరుపనున్నట్లు తెలిపారు. రెండవ తేదీన సాయంత్రం 6 గంటల నుంచి ఉత్సవ వేడుకలకు అంకురార్పణ జరగనున్నట్లు చెప్పారు. మూడవ తేదీన ఉదయం 6:30 గంటలకు ధ్వజారోహణము, 10 గంటలకు శేష వాహనం, రాత్రి 8 గంటలకు హనుమంత వాహనం సేవలు , నాలుగో తేదీన ఇదే సమయంలో సూర్యప్రభ వాహనం, స్నపన తిరు మంజనం, చంద్రప్రభ వాహనం సేవలు, ఐదవ తేదీన గజవాహనం ,శాంతి కళ్యాణం, గరుడ వాహనం సేవలు, ఏడవ తేదీన మహా పూర్ణాహుతి ,చక్రస్నానం, శ్రీ పుష్పయాగం సేవలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పూర్తి భద్రత నడుమ భక్తులకు సకల సౌకర్యాలతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సేవలను దర్శించుకొను భక్తులకు ప్రారంభ తేదీ నుంచి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం అన్నప్రసాధ వితరణ ఉచితంగా దేవస్థానం అందిస్తుందని వెల్లడించారు.కావున భక్తులు బ్రహ్మోత్సవాలలో నగర వ్యాప్తంగా తరలివచ్చి శ్రీవారి దర్శన భాగ్యాన్ని పొందాలని వారు కోరారు. ఈ బ్రహ్మోత్సవాలు త్రినాధ్ బాబు సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెల్లడించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ప్రతిని ఆలయ అధికారులు ఆవిష్కరించారు.

# ప్రతాప కమలకు గణితంలో పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ప్రతాప కమల డాక్టరేట్‌కు అర్హత సాధించారు. మాగ్నెటో హైడ్రో డైనమిక్ (ఎం హెచ్డీ)పై వేడి, ద్రవ్యరాశి బదిలీ హాల్, అయాన్-స్లిప్ ప్రభావాలతో ద్రవ ప్రవాహ సమస్యలు అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.

ఈ పరిశోధన కు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివారెడ్డి శేరి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ కమల పరిశోధన ఎంహెచ్డీ ద్రవ ప్రవాహాలలో వేడి, ద్రవ్యరాశి బదిలీ యొక్క సంక్లిష్ట ప్రవర్తనపై దృష్టి పెట్టి, హాల్, అయాన్-స్లిప్ ప్రభావాలను కలుపుతుందని తెలియజేశారు. పరిమిత మూలక పద్ధతి (ఎఫ్ఈఎం)ని ఉపయోగించి, ఆమె పని వేగం, ఉష్ణోగ్రత, ఏకాగ్రత ప్రొఫైళ్లు, ఇతర కీలక పారామితులపై వివరణాత్మక అంతర్దృష్టులను అందిస్తోందన్నారు. ఇవి ఇప్పటికే నిరూపితమైన ఫలితాలతో సరిపోల్చి ధృవీకరించినట్టు తెలిపారు. శాస్త్రీయ కఠినత, ఇంజనీరింగ్, భౌతిక శాస్త్రాలలో వినియోగించేలా ఆమె అధ్యయనం ఉందని ఇప్పటికే ప్రశంసలు అందుకున్నట్టు వెల్లడించారు. డాక్టర్ కమల సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

డాక్టర్ కమల సాధించిన విజయం, ఆయా విభాగాలలో అత్యాధునిక పరిశోధన, విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడంలో గీతం యొక్క నిరంతర నిబద్ధతను చాటుతోందన్నారు.

# హికప్ పాత్రలో జీవం పోసిన మెసెన్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆహ్లాదపరిచిన పటావళి డ్రాగన్‌ను ఎలా పెంచాలి ఇప్పుడు జీవ చిత్ర రూపంలో కొత్తగా రూపుదిద్దుకుంటోంది. యునివర్సల్ సంస్థ రూపొందించిన ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు డీన్ డెబ్లాయిస్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం ఈ సంవత్సరం జూన్ 13న సినిమా ప్రదర్శనశాలల్లో విడుదల కానుంది. ఈ కథలో ప్రధాన పాత్ర అయిన హికప్ పాత్రలో యువ నటుడు మేసన్ థేమ్స్ కనిపించనున్నాడు. అతని నటనను చూసి ముందు భాగాల్లో హికప్ తండ్రి పాత్ర పోషించిన ప్రముఖ నటుడు జెరార్డ్ బట్లర్ ఆశ్చర్యపోయారు. "అతడు బాగా నటించాడు అనే విషయం నాకు తెలుసు. కానీ కలిసి పనిచేసే తరుణంలో నాకొప్పెట్టి అనిపించింది %-% 'వావ్! ఈ చిన్నవాడు ఎంతో బాగా నటిస్తున్నాడు!' " అని అన్నారు. అతడి నటనలో హాస్యం, ఆత్మవిశ్వాసం, మనోవేదన, అనిశ్చితి అన్నీ సమపాళ్లలో మిళితమై ఉన్నాయి. పాత్రను పూర్తిగా అర్థం చేసుకుని, దానిలో లీనమయ్యే విధానం అసాధారణం. సహ నటులను గమనించే తీరు, దృశ్యాల్లో తన అభినయం %-% ఇవన్నీ చూశాక తాను ఒక గొప్ప నటుడిగా ఎదగబోతున్నాడు అనిపిస్తోంది" అని బట్లర్ పేర్కొన్నారు. బెర్క్ అనే ఊరులోని ఒక తెలివైన కానీ తక్కువగా అంచనా వేసే యువకుడు హికప్. ఒక అరుదైన రాక్షసపక్షిని వదిలిపెట్టి, దానితో అనుబంధాన్ని ఏర్పరచుకోవడం ద్వారా ఇతని జీవితం మారుతుంది. ఈ బంధం అతన్ని ఊరి మార్గదర్శిగా మార్చుతుంది. ఈ చిత్రంలో ధైర్యవంతురాలైన అస్ట్రిడ్‌గా నికో పార్కర్, హికప్ తండ్రి స్టోయిక్ పాత్రలో మళ్లీ జెరార్డ్ బట్లర్ నటిస్తున్నారు. అంతేకాక, నిక్ ఫ్రాస్ట్, జూలియన్ డెనిసన్, గాబ్రియేల్ హోవెల్, హ్యారీ ట్రెవాల్డ్విన్ వంటి పలువురు ప్రముఖులు నటిస్తున్న ఈ చిత్రం, గత కంటే మరింత హృద్యంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని సినిమా పరిజ్ఞానం కలిగినవారు అభిప్రాయపడుతున్నారు.బెర్క్ ఊరి మాయాజాలాన్ని మళ్లీ అనుభవించండి %-% "డ్రాగన్‌ను ఎలా పెంచాలి" ఈ సంవత్సరం జూన్ 13న వస్తోంది!

# పొగాకు క్యాన్సర్‌కే కాదు..

## ఊపిరితిత్తులు,నోటి ఆరోగ్యానికి ముప్పు

-యువతను జీవితాంతం బంధించేస్తుంది,

-ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా..

-డా. ఏ జయచంద్ర సూచన (కేర్ హాస్పిటల్స్),



హైదరాబాద్,మేజర్ న్యూస్: ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం.. ప్రపంచవ్యాప్తంగా పొగాకు వాడకాన్ని మానేందుకు ప్రజలను ప్రోత్స హించేందుకు జరుపుతారు. ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన నినాదం "అన్ మాస్కింగ్ ది అప్పీల్". దీని ద్వారా రుచికరమైన ఉత్పత్తులు, ఆకర్షణీయమైన ప్రకటనలతో పొగాకు పరిశ్రమ యువతను ఎలా లక్ష్యంగా చేస్తుందో బయటపెడుతోంది. ఈ సందర్భంగా బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్, సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డా. ఏ జయచంద్ర మాట్లాడుతూ , "పొగాకు వలన కేవలం క్యాన్సర్ మాత్రమే కాదు, ఊపిరితిత్తుల సమస్యలు, నోటి క్యాన్సర్‌కు ముందస్తు లక్షణాలు, దమ్ము సమస్యలు, గుండె సంబంధిత రోగాలు కూడా వస్తాయి. యువతలో వేపింగ్, గుట్కా వంటివి ప్రాచుర్యంలోకి రావడం చాలా ప్రమాదకరం" అన్నారు. భారతదేశంలో 26 కోట్ల మంది పొగాకు వాడుతున్నారని, సంవత్సరానికి సుమారు 13 లక్షల మంది దీని వలన మరణిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. పొగాకు వల్ల దేశం ఆరోగ్య, ఆర్థిక పరంగా భారీ నష్టాన్ని ఎదుర్కొంటోంది. ఒక అధ్యయనం ప్రకారం, ప్రతి సంవత్సరం ?1,77,000 కోట్లకు పైగా ఆరోగ్య సేవలపై ఖర్చవుతోంది, ఇది పరిశ్రమ నుండి వచ్చే ఆదాయానికి మించినది."పొగ తాగే వారిలో ఊపిరితిత్తులు బలహీనపడతాయి. వారికి తరచూ శ్వాస సమస్యలు, ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. గుట్కా, వేపింగ్ కూడా ప్రాణాలకు ముప్పే. ఇవి సురక్షితమైనవని అనుకోవడం పొరపాటని డాక్టర్ జయచంద్ర తెలిపారు.

పొగాకు పొగలో 7,000కు పైగా హానికర రసాయనాలు ఉంటాయి. ఇవి నోరు, గొంతు, ఊపిరితిత్తులు, మూత్రపిండాల్లో క్యాన్సర్‌కు కారణం అవుతాయి. ప్యాసివ్ స్మోకింగ్ వల్ల పిల్లలు, వృద్ధుల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది.

పొగాకు వినియోగం వ్యక్తిగత ఇష్టం కాదు. ఇది కుటుంబాన్ని, సమాజాన్ని ప్రభావితం చేస్తుంది. యువతను లక్ష్యంగా చేసుకొని రంగు, వాసనలతో ఆకర్షించే ఉత్పత్తులు తయారు చేస్తోంది పరిశ్రమ. దీన్ని మనం అడ్డుకోవాలి," అని ఆయన అన్నారు.

# సైబరాబాద్ పరిధిలో రూ.3 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత

● ఒకటిన్నర కిలోల హెరాయిన్ స్వాధీనం ● షాద్‌నగర్‌లోని ఓ దాబాలో డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠా

● హెరాయిన్‌తోపాటు గంజాయి, ఓపీఎం డ్రగ్స్ పట్టివేత ● ఇద్దరిని పట్టుకున్న పోలీసులు




మాదాపూర్,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. కిలోన్నర హెరాయిన్ను ఎస్వోటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. షాద్నగర్ సమీపంలోని ఓ దాబాలో డ్రగ్స్ విక్రయిస్తున్నారు. హెరాయిన్తో పాటు గంజాయి, ఓపీఎం డ్రగ్స్ సీజ్ చేశారు. రూ.3 కోట్లకు పైగా విలువ చేసే డ్రగ్స్ ఎస్వోటీ స్వాధీనం చేసుకుంది. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వివరాలను మీడియాకు వెల్లడించారు. కుక్గా పని చేసే వికాస్ సోహు.. రాజస్థాన్ నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి అమ్ముతున్నాడు. డాబా కి వచ్చే కస్టమర్లకు మాత్రమే అమ్ముతున్నారని సీపీ అవినాష్ మొహంతి తెలిపారు. నిందితుడు ఫోన్ను స్వాధీనం చేసుకున్నామని.. అతని కాంటాక్ట్ ఆధారంగా కస్టమర్స్పై దృష్టి పెట్టామని సీపీ వెల్లడించారు.



మధ్యప్రదేశ్, హైదరాబాద్కు చెందిన వ్యక్తులతో లింక్స్ ఉన్నాయని.. ఈ కేసులో రూ.89,700 నగదు, రూ. 30 వేల విలువైన మూడు మొబైల్ ఫోన్లు, వేయింగ్ మిషన్, ప్యాకింగ్ కవర్ ప్యాకెట్లు సీజ్ చేశామని సీపీ తెలిపారు. ధూల్పేట్కు చెందిన సలీమ్, మహేశ్వరానికి చెందిన రాజు, మధ్యప్రదేశ్కి చెందిన మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు సీపీ వెల్లడించారు. శంషాబాద్ డీసీపీ బి. రాజేష్, మాదాపూర్ ఎస్ఓటీ డీసీపీ ఎస్ఓటీ పి. శోభన్ కుమార్, మాదాపూర్ ఎస్ఓటీ ఏడీసీపీ పి. శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో ఎస్ఓటీ బృఎందం షాద్ నగర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించారు.

# రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుంది : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ నిరుపేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందని అని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు అన్నారు...శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు నియోజక వర్గ కార్పొరేటర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా కాంగ్రెస్ నాయకులు ప్రజలను ఎంతో వేదిస్తున్నారు అని....వీరి అరాచకాలకు ప్రజలు బలి అవుతున్నారు అని...వారికి అండగా ఉండాలి అని తెలిపారు. బిఆర్ఎస్ పరిపాలన లో కేసీఆర్ నాయకత్వం లో ఎవుడు కూడా ఇలాంటి అరాచకాలు జరగలేదు అని అన్నారు. ఎప్పటికీ ప్రజలు కాంగ్రెస్ పాలనలో విసుగెత్తి పోయారు అని ...నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్ద నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి, పగడాల శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్... పగడాల బాబురావు పాల్గొన్నారు..

# ప్రణాళికా బద్ధంగా కాలనీల అభివృద్ధి

## ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలకు కృషి

## పనులు వేగ వంతు చేయాలని అధికారులకు ఆదేశం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోనీ మల్ రెడ్డి రంగారెడ్డి నగర్ లో రూ. 50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కాలనీ వాసులు మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో భాగంగా కాలనీ నందు ర్యాంపులు, మెట్లు, తొలగించాలని అధికారులకు తెలిపారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా వాల్ టు వాల్ రోడ్డు వెయ్యాలని కాంట్రాక్టర్ ని అధికారులను కోరారు. సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని, అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చంపాపేట్ డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృఎద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. చంపాపేట్ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృఎద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృఎష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. అదేవిధంగా కాలనీ అభివృఎద్ధికి ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని కాలనీ వాసులకు తెలపటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మున్సిపల్ ఎ.ఈ సురేష్, కాలనీ అధ్యక్షులు గంగాధర్ రెడ్డి, కాలనీ సభ్యులు భూపతి రెడ్డి, సత్తయ్య, కృఎష్ణయ్య, రామ్ నివాస్, తదితరులు పాల్గొన్నారు.

# దోమల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

## కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో దోమలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దోమల నివారణకు ఏంటమాలజీ అధికారులు ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఎఇ సోని, ఇఫ్ఎ పద్మలతో అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ దోమల నివారణ స్పెషల్ డ్రైవ్ ఫాగింగ్ పైలట్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు దోమలు పెరిగి బస్తీలలో ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, దోమలను నివారించేందుకు జిహెచ్ఎంసి ఎంటమాలజీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రతి బస్తీలో తప్పకుండా ఫాగింగ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోణంకి జగన్నాథం, యావరెడ్డి, రవీందర్‌రెడ్డి, కృష్ణారావు, కమ్మరి శ్రీనివాస్, మరళి, అమ్మలు, లక్ష్మి మరియు ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసా

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ గోపి నగర్ కాలనీ చెందిన పుట్ట శంకుతల కు ఎమ్మెల్యే గాంధీ వివేకానంద నగర్ లోని తన కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఎల్ఓసీ,సీఎంఆర్ఎఫ్ సంబదించిన రూ. 2,50,000/- వేలు విలువ గల చెక్కును కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని, నిరుపేదలకు అండగా ఉంటూ కార్పొరేట్ వైద్యం కోసం చెక్కులను మంజూరు చేసి వారికి భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబయ్య, రాజు నాయక్, వేణు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

